33)వరాళి

ప||     నడువరో జడియక సవ్య మార్గమిది | మడుగరి వైష్ణవ మార్గమిది ||

చ||     ఘన శుకముఖ్యులు గన్న మార్గమిది | జనకాదుల నిశ్చల మార్గమిది |
        సనత్కుమారుడు జరపు మార్గమిది | మనువుల వైష్ణవ మార్గమిది ||

చ||     నలుగడ వసిష్ఠు నడుచు మార్గమిది | యిల వేదవ్యాసుల మార్గంబిది |
        బలిమిగలుగు ధృవపట్టపు మార్గమిది | మలసినవైష్ణవ మార్గమిది ||

చ||     పరమ మార్గంబిదె ప్రపంచ మార్గమిది | గురు మార్గంబిదె గోప్యమిదే |
        గరిమెల శ్రీవేంకటపతి మాకును | మరిపెను వైష్ణవ మార్గమిదే ||